# నేను ఆశావాదిని కాలేను

ఎమ్. జయశ్యామల



వేగంగా వస్తున్న గూడ్సుబండి సడన్‌గా ఆగిపోయింది, ఫర్లాంగు దూరంతో వున్న స్టేషను లైట్లు అందదూరం కాంతి ప్రసారం చేయలేకపోతున్నాయి. కానీ, యింజను హెడ్‌లైట్ల కాంతి క్రీనీడలో రెండు మానవాకారాలు అస్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆ ఆకారాల్లో ఒకటి యింజనుకి యిరవై గజాల దూరంలో పట్టాలనడుమ నుంచుని వున్నది. రెండోది పట్టాలనడుమ ప్ర ్కగా నుంచుని వున్నది. అప్పటికి క ఁం టైము సాయంత్రం ఆరుదాటింది. శీ కాలం వలన అప్పుడే నలుదిశలా చీ ి ఆవరించుకొని వుంది.

పట్టాల నడుమ నుంచుని వున్న ఆ ారం ఆవేశంగా రొప్పుతూ, "ఎవరు న ్వ! రైలునిఎందుకాపావు?'' అన్నాడు అ ని గొంతుక కఠోరంగా విన్పిం చి ి.

''నేనే ఆపాను!'' ప్రక్కనున్న ఆకారం సమాధానం చెప్పింది.

''ఎందుకు?'' తీవ్రంగా వినిపించిందీ సారి.

''అవును! ఒక ప్రాణి బలవంతంగా చస్తుంటే చూస్తూ వూరుకోలేకపోయాను. అయినా నీవు ఎందుకు చస్తున్నావ్?'' అంటూ అతనిని పట్టాలమధ్యనుంచి ప్రక్కకు లాగాడు.

''ీరెవరసలు? నన్నాపడానికి. చావడానికి కూడా దారిలేదా ఈ దేశంలో?'' అతడు కోపంగా ప్రశ్నించాడు.

అ ఠలతను నవ్వాడోసారి వింతగా. యింతలో యింజను డ్రైవరు ఎందుకాపాడోనని రైలుదిగి వీనివద్దకు వచ్చాడు. అవతలతను పరిస్థితిచెప్పి ట్రైనుని పోనిమ్మన్నాడు. పోతూ, పోతూ బ్రతికడం చేతకాని దద్దమ్మలిల్లానే చస్తారు. తోటివాళ్ళ ప్రాణాలు తీస్తారు!'' అన్నాడు డ్రైవరు.

అ యువకుడు డ్రైవరుకేసి చురచురా చూసాడుగానీ, ఆ సంగతి అతనికి తెలియదు.

ఆ గూడ్సుబండి కదిలి అలా అలా సాగిపోయింది. అంతవరకు అతను యువకుని చెయ్యి గట్టిగా పట్టుకునే వున్నాడు. వదిలితే మళ్లీ వెళ్ళి ఎక్కడ పడతాడోనన్నట్లుగా.

''వదలండి! రైలెళ్ళిపోయిందిగా! మీరెవరు?'' అనడిగాడా యువకుడు అతని చేతులు విసురుగా వదుల్చు కుంటూ.

అతను ఆ యువకుని వదిలేసి, "నేను ఓ డాక్టర్ని! నాపేరు చక్రవర్తి. యింతకీ నువ్వెవరు? నీ పేరేమిటి? చావాలని ఎందుకు ప్రయత్నించావ్?'' అనడిగాడు చక్రవర్తి.

ఆ యువకుడు అదోరకంగా చూసి, ఓ వ్యక్తిత్వమంటూ లేనివాడికి పేరేదేమయితే ఏమిటి?'' అని విరక్తిగా ఒకసారి నవ్వి, "చావడానికి ఎందుకు ప్రయ

త్నరచానంటారా, కాని.. యిందాక ఆ రైలు డ్రైవరు అన్నాడు చూడండి. 'బ్రతకడం ఎలాగో తెలియక చచ్చిపోదామనుకున్నాను. మనిషికి తనమీద తనకే విరక్తి కలిగినప్పుడు చావుకు దారులు వెతుక్కుంటాడు. కానీ....కానీ.......మీరు వచ్చి అడ్డుతగిలారు. ఎందుకడ్డు తగిలారు?" అతను తిరిగి ఆవేశంగా ప్రశ్నించాడు.

చక్రవర్తి అతని వీపుమీద ఆప్యాయతగా చిన్నగా చరిచి, "పిచ్చివాడా! బ్రతకలేక చస్తున్నానంటావ్! కానీ, అసలు నువ్వు బ్రతకడానికే ఎందుకు ప్రయత్నించరాదు?" అన్నాడు.


"హుఁ! ప్రయత్నం. నా బుద్ధి తెలిసినప్పటినుండి బ్రదకడానికే ప్రయత్నం చేసాను. కానీ, నన్నీ సంఘం బ్రతకనివ్వడంలేదు. ప్రయత్నం చేసి చేసి విసిగి వేసారి చావడానికే నిశ్చయించుకున్నాను. కానీ, చచ్చి ఎక్కడ యీ లోకం బాధలనుభవించకుండా పోతానేమోనని మీరు అడ్డు పడ్డారు. అవును! మీరు ఈ సంఘంలో ఒక భాగమే కదూ!" నిష్ఠురంగా అంటున్న ఆ యువకునిచూసి చక్రవర్తి మరోసారి నవ్వాడు వింతగా.

అతను అంత హాయిగా తేలికిగా నవ్వుతుంటే ఆ యువకుడికి ఈర్ష్య కల్గుతోంది.

"ఏమిటీ! నిన్ను సంఘం బ్రతకనివ్వటంలేదా! అదెలాగ! సంఘంలో ఉన్న వాళ్ళు తప్పకుండా బ్రతికి తీరాల్సిందే! అసలు సంఘమంటే ఎవరు? నువ్వు, నేను, అలా నల్గురం కలిస్తేనే సంఘం కదా!" సీరియస్ నుంచి తేలికగా మారిపోతూ, "కాదు బాబూ! నీవేదో దాచిపెడుతున్నావ్! నువ్వు చూస్తే చదువుకున్నవాడిలా వున్నావ్! నువ్వేదో ఆవేశపడి ఈ పనికి పూనుకొన్నావ్! ఏమిటో నాకు చెప్పు! అంటూ కొంచెం ప్రేమగా అడిగాడు.

ఆ యువకుడు కనుసన్నలనుంచి చక్రవర్తిని తీక్షణంగా చూసాడు. తరువాత, "ఎందుకు? మీరేమయినా అరుస్తారా? తీరుస్తారా?"

"నేను అర్చక పోయినా, తీర్చక పోయినా, నీకే సహాయం చెయ్యలేక పోయినా, ఒక మనిషిగా నీకు మాట సాయమైన చెయ్యలేనని నేననుకోను!" అన్నాడు చక్రవర్తి.



"అవును! మీరు నిజమైన మనిషికాబట్టి,నేనుచస్తుంటేచూస్తూవూరుకోలేకపోయారు!" అన్నాడు. తిర్గి "నేను లోకంలో అవతరించి యిరవై మూడేళ్ళయింది. నన్ను కన్న తల్లి పెళ్ళికాక పూర్వమే ఒక మదాంధుడి పశుత్వానికి బలియై గర్భం దాల్చింది. ఆడపిల్లలంటే ఆటాడుకునేబొమ్మనుకున్న ఆధనవంతుడు అమ్మ గర్భం దాల్చిందనగానే ఎక్కడికో వెళ్ళిపోయాడు. నాతల్లి పేదరికం వలన తప్పంతా ఆమెదే అయ్యింది. అతను ధనవంతుడు కావడంవలన అతని తప్పులేం పైకిరావు. వచ్చినా ఈ సంఘం అవి తప్పులుగానే భావించదు. డబ్బున్నవాడు గనుక తప్పులు, ఒప్పులుగానే కనిపిస్తాయి. పేదవాడు మంచిచేసినా, చెడే ఎదురవుతుంది. మంచిచేస్తేనే గతిలేనప్పుడు, చెడు చేస్తే వూరుకొంటుందా! కాకులు,గ్రద్దలులా ఈ సంఘం వారిని తరిమి, తరిమి, పొడిచి చంపుతుంది. ఈ పనిలో మా అమ్మదే తప్పుగాదు! అతనిదీ వుంది!" ఆవేశంగా ఆ యువకుడంటూంటే.

"ఎందుకయ్యా! డబ్బున్న వాళ్ళంటే అంత కోపం?" అన్నాడు చక్రవర్తి.


"కోపంకాదు! ఆరని మంట! మా లాంటి పేదవాళ్ళ జీవితాలతో ఆటలాడే ధనవంతులంటే అంతులేని అసహ్యం. విశాల హృదయంగల మా నాన్న మా సంగతి తెలిసి, అమ్మని. నన్ను ఆదరించారుగనుక సరిపోయిందిగానీ.లేకుంటే మేమేమవ్వాలి? ధనమధాంధ కారంతో ఎదుటి జీవితాలను విలాసవస్తువులాగా వాడుకుని, ఆటలాడి ముక్కలు చేసే అధికారం వీరి కెవరిచ్చారు? నా అదృష్టం బాగుండక నాన్న కారుక్రింద పడి చచ్చిపోయారు! అమ్మ నన్ను కష్టపడి పెంచి పెద్దచేసి బి. ఏ. వరకు చదివించింది.కానీఫలితం ఏది?పతిత, కులట అనిఅమ్మని, నన్ను కులట కొడుకునని, ఈ సంఘం మా వెంటపడి తరిమి, తరిమి కొడుతోంది. పొరబాటున కాలుజారిన స్త్రీకి జాలీ, దయా చూపలేని యీ సంఘానికి ఏడిపించే, అవమానించే హక్కుమాత్రం దేనికి? ఎక్కడికెళ్ళినా నన్ను అవహేళన చేసి ఏడిపించిందే గానీ, నాకేం చెయ్యగలిగిందీ సంఘం? డబ్బున్నవాడ్ని మరి కాస్త డబ్బుగలవాడిగా చేస్తుందే గానీ, నాలాంటి పేదవాడికేమి చెయ్యగలిగిందీ సంఘం? పేదవాడ్ని పరిహసిస్తూ, వున్నవాడి అడుగులకు, మడుగు లొత్తుతున్న ఈ సంఘానికి న్యాయం తెల్సా! చదువుకున్న చదువుతోనైనా, ఏదైనా ఉద్యోగం చేద్దామనుకుంటే నాలాంటివాడికి వుద్యోగం ఎవరిస్తారు? రికమండేషన్లు కావాలి. లేకపోతే లంచాలు క్రుమ్మరించాలి. వూరికే ఎవరిస్తారు? రెండూ లేవు గనుకనే నాకు వుద్యోగం రాలేదు. నీతిగా, నిజాయితీగా బ్రతికేవాడికి ఏమి ఫలమిస్తుందీ సంఘం. కనీసం కూలిచేసుకుందామన్నా ఎవరూ యివ్వరు. కాస్తోకూస్తోచదువుందిగా!మరోటి చూసుకోవయ్యా' అంటారు. కానీ, కనీసం కూలిచేసుకుని బ్రతికేవాడికున్న సంతృప్తి చదువుకున్నవాడనుభవించలేదని వాళ్ళకెలా తెలుస్తుంది! అందుకే అన్నారేమో! 'చదువుకున్న వాడికంటె చాకలాడేమేలని'. యింకెలా బ్రతకడం? దీనికంటె చావడం

నయం కాదూ!'' ఆవేశంగా, ఆయాసంగా అగాడాయువకుడు.

"మీ అమ్మ పేరేమిటి? చక్రవర్తి నిదానంగా అడిగాడు.

"అమ్మ పేరా! - నిరుపమ" అన్నాడు ఎటో చూస్తూ.

చక్రవర్తి ఒకసారి లోలోపలే వులిక్కిపడ్డాడు. మొఖం పాలిపోయింది. ఒకటి రెండుసార్లు మనసులో 'నిరుపమ, నిరుపమ' అనుకున్నాడు. అతనిలో జరిగిన ఆ కలవరపాటును ఆ చీకటిలో ఆయువకుడు గమనించలేదు.



"ఇంతకీ నీ పేరు చెప్పలేదు?" చక్రవర్తి మళ్లీ అడిగాడు.

"నాపేరు రాజారాం! అమ్మ అలాగే పిల్చుకునేది. కనీసం తల్లి అయినా దేవుడు ఈ విశాలప్రపంచంలో 'నా' అన్న వాళ్లు లేకుండా ఒంటరివాడ్ని చేశాడు. పుట్టినందుకు కొన్నాళ్ళయినా భూమిమీద కనీసిం కోరికలు తీరకుండా చచ్చిపోవడమెలాగ? పుట్టినవెంటనే చావటం అదొక తరహా! కానీ, జీవితమంటేఏమిటో తెల్సుకునే వయస్సులో, యింకా ఈ లోకంలో అనుభవించాల్సినవి వున్నవని తెల్సుకునే వయస్సులో చచ్చిపోవడమంటే ఎంత బాధ అది అనుభవించే వాడికే తెలియాలి. కానీ, నేను అందరిలా ఆశలు గూడుకట్టుకొని ఆశాసౌధాల్లో విహరించలేదు!'' అంతవరకూ నెమ్మదిగా చెబుతున్న రాజారాం తిర్గి ఆవేశంతో అతని కంఠం జీరబోతూండగా. "కానీ నేను పుట్టాను గనుక గిట్టేవరకూ బ్రతికుండాలి. వున్న తరవాత ఈ పొట్టకింత తిండి పెట్టి పోషించాలి. నేనేం చదువులేనివాడిని కాదు. చదువురానివాళ్ళకీ లేక, చదువుకున్న వాళ్ళకీ ఉద్యోగాలు రాక ఏండుకీ దేశానికీ ప్రగతి? నేను బి. ఏ. ప్యాసయి మూడేళ్ళయింది. అప్పటినుండి ఏదో ఉద్యోగం, కనీసం యాభయి రూపాయల జీతమైనాసరే చేదామంటే ఏదీ రాదే? లేదంటూనే ఉద్యోగాలకి అప్లయి చేసినందుకు, దరిదాపు పదిహేనువందలయింది. యిది చెబితే ఎవరు నమ్ముతారు!'' చదువుకొనీ, కుక్కలా యింత హీనంగా బ్రతకడం కంటె చావడం నయం!'' అన్నాడు.

"చచ్చి ఏమిసాధిస్తావోయి పిచ్చివాడా! బ్రతికి నీవు ఈ సంఘాన్ని సాధించదలచు కున్నది సాధించు! అంతేగానీ, ఆత్మహత్య చేసుకోవడం మహా పాపమని నీకు తెలియదూ?''

చక్రవర్తి మాటలు రాజారాంనే మరింత రెచ్చగొట్టాయి, "హుం! ఆత్మహత్య మహాపాపం, ఈ ధర్మ వేదాంతాలు నేనూ చెప్పగలను. ఆ మాట కొస్తే ఏది పాపం కాదూ? ఈ సంఘంలో నీతిగా, నిజాయితీగా బ్రతకడం పాపం! ఏమీ లేనివాడుగా పుట్టడం పాపం! మనిషిగా పుట్టడం పాపం! పుట్టి బ్రతకడం పాపం! ఏమీ లేని పేదవాడుగా పుట్టడం అంతకంటె పాపం! అసలు భూమి మీద పుట్టడమే ఓ మహాపాపం! ఆత్మహత్య పాపమని నాకూ తెల్సు. కానీ ఆత్మని పోషణచేసి పెంచలేనప్పుడు చంపడం పాపం కాదు!''

చక్రవర్తి నవ్వాడు. "ఊహుం! చావడమంటే మాటలనుకున్నావా? మాటలు సులభంగానే చెప్పవచ్చు. గానీ, క్రియలో మటుకు ముందరకు పోలేం....!''

"ఎందుకు పోలేం! అందుకే నేను నా మాటలని క్రియలో పెడుతూంటే ఎందుకడ్డుపడాలి?'' కంచులా వుందతని కంఠం.

"చూడు రాజారాం! నువ్వు ఆవేశంలో వున్నావ్! నీకు యిరవై మూడేళ్ళు. నాకు ఏభై ఏళ్ళు. అంటే నీ కంటె యిరవై ఏడేళ్ళు పెద్దవాడిని, అనుభవం గలవాడ్ని. పిరికిగా భయపడేవాడిని చూస్తే మరీ ఏడిపిస్తుందీ సంఘం. తలెత్తుకు తిరగగల వాడినే మన్నిస్తుంది. నువ్విలా భయపడి చావడం శుద్ధ తెలివి తక్కువ. నీకే మభ్యంతరం లేకపోతే నా వద్దకు రా! నా నర్సింగ్ హోమ్‌లోనే వుందువుగాని. నేను నిన్ను పోషించలేనంత దరిద్రుడ్నిగాను, పెద్ద చెయ్యితిర్గి పేరున్న డాక్టర్ని. నా ప్రవేటు హాస్పటల్ చాలా పెద్దది వూళ్లో. నేను చెప్పేది మెందుకు! రా చూద్దువుగాని!'' అన్నాడు చక్రవర్తి రాజారాం భుజం మీద చెయ్యి వేసి.

రాజారాం అనుమానంగా చక్రవర్తి కేసి చూసాడు. తరువాత "మీ సహృదతకు కృతజ్ఞణ్ణి. కానీ, నాలో మళ్ళీ ఆశలు రేపెట్టి జీవితం మీద తీపిని పెంచకండి. నాకు బ్రతకాలనే ఆశపోయింది. జీవించాలనే కోర్కె ఏ మాత్రం లేదు. నాలో ఆశలు అణగారి పోయినాయి మిగిలినవి కూడా నేను బలవంతాన అణిచివేసుకున్నాను. అవి తిరిగి మీ మాటలతో మేల్కొలపకండి. ఆశలకు తిర్గి బానిసను కాదలచుకోలేదు. నాకు ఈ సాయం ఒక్కటి చేయండి చాలు!'' అంటూ ప్రార్థించాడు రాజారాం.

"నీకెందుకు! నీ జీవితం సుఖవంతమయేలా చూసే బాధ్యతనాది. నువ్వు మరేం ఆలోచించకు! నా వెంటరా!'' ఆజ్ఞాపించినట్లుగా అన్నాడు చక్రవర్తి.

రాజారాం అలా చీకటిలోకి మౌనంగా చూస్తూ, ఆలోచిస్తూండి పోయాడెంత సేపో! తరువాత నిశ్చయించుకున్న వానిలా, "సరే! పదండి!'' అంటూ అతని వెంట వెళ్ళడానికి తయారయాడు.

సాయంత్రం షైరుకని వచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడి, అతనిలో ఆశలు పుట్టించి, తిరిగి ఈ లోకంలో జీవింప చేయ్యడానికి ఒప్పించినందువల్ల చక్రవర్తి కదీ ఆనందంగా వుంది. సరాసరి అతనిని తన పెద్ద బంగళాకు తీసుకు వెళ్ళాడు. చుట్టూరా పెద్ద కాంపౌండువాల్,

అందులో రకరకాల క్రోటన్స్, పూల మొక్కలు పచ్చగా పెరిగి ముచ్చటగా వున్నాయి. రంగురంగుల రాళ్ళతో తయారయిన ఆ యిల్లు ఎంతో చూడ ముచ్చటగా వుంది. గుమ్మాలకు, కిటికీలకు గులాబిరంగు తెరలు, మూలగా చక్కగా అమర్చిన ఫ్లవర్ వేజు, బుద్ధ విగ్రహం, ఖరీదయిన సోఫా సెట్టూ, ఫర్నిచరు ధనవంతుల యిల్లు ఎలా వుండాలో అలానే వుంది. తరువాత ఎకరం నేలలో కట్టిన తన హాస్పటల్‌కి తీసుకెళ్ళాడు. ట్యూబ్‌లైట్ల కాంతిలో ఇంద్ర భవనంలా వెలుగుతోంది ఆస్పత్రి. చాలా గొప్పగా వుంది. వరుసగా వున్న రోగుల వార్డులు, ఎంతో నీట్‌గా, ప్రశాంతంగా వున్నాయి. కాంపౌండులో వున్న పచ్చని పూలచెట్లూ, గేటికి ప్రక్కగా ఆగి వున్న పెద్ద నల్లని కారూ వున్నాయి.

అవన్నీ చూస్తుంటే రాజారాం హృదయం తిరిగి బ్రతుకు మీద ఆశ చూపెడుతోంది. కానీ రాజారాం ఆ వలలో ఆశకు తిరిగి లొంగిపోదల్చలేదు. అందుకే ఈ లోకంలో బ్రతుకు మీద, భ్రమ కల్పించే వస్తువులేమీ వుంచుకోలేదు తన దగ్గర. చివరికి బి. ఎ. డిగ్రీ కాగితం కూడా అగ్నిదేవుని కర్పితం చేసే చావుకి సిద్ధపడ్డాడు.

చక్రవర్తి రాజారాంని ఇంట్లో వాళ్ళకి పరిచయం చేసి, తన పంక్తినే భోజనం పెట్టించి, అతనికి ప్రత్యేకంగా ఓ గది చూపెట్టి పడుకోమన్నాడు. రాత్రి చాలా సేపు అతని దగ్గర కూర్చోపెట్టుకుని, అతనికి బ్రతుకు మీద ఆశలు చూపెట్టి, తనకి వుద్యోగం యిప్పిస్తానన్నాడు!"

రాజారాం నెమ్మదిగా అన్నాడు. "ఉద్యోగానికి కావలసిన సర్టిఫికేట్లు నా దగ్గరేం లేవు!"

"ఫరవాలేదు! నా పలుకుబడితో యిప్పిస్తాను! మీలాంటి వాడు పిరికితనంతో చావకూడదు. మీలాంటి నిరుద్యోగులీ సంఘంలో చాలా మంది వున్నారు! వారిలా ధైర్యంగా బ్రతకడం నేర్చుకో!" అంటూ చక్రవర్తి ఆ రాత్రికి సెలవు తీసుకున్నాడు.

ప్రొద్దున్న లేస్తూనే రాజారాం గది తలుపులు తీసి వుండడం చూసి అప్పుడే లేచి ఏం చేస్తున్నాడా? అనుకుంటూ అతని గదిలోకి వెళ్ళాడు చక్రవర్తి. కానీ, అక్కడి దృశ్యం ఆయన్ని ఆశ్చర్యపరిచింది. ప్రక్క మీద రాజారాం లేడు. సరికదా, అతని బదులు తెల్లని కాగితం మంచ మీద పడుంది. చక్రవర్తి దానిని ఆత్రంగా తీసికొని చూశాడు.

"డియర్ డాక్టర్!

మీ ఆదరణకు నేను కృతజ్ఞుణ్ణి! మిమ్మల్ని మోసగించి యిలా పోతున్నందుకు క్షమించండి. నాకీ లోకంలో బ్రతకాలనే కాంక్ష చచ్చిపోయింది. కారణం ఏమిటని అడిగితే 'ఇదీ' అని చెప్పలేను. అయినా నేను బ్రతికి ఏం చెయ్యాలి! నా కెవరున్నారు గనుక! నా బుద్దెరిగి నప్పటినుండి జీవితం మీద విరక్తి బాగా కలిగింది. నేను పెరుగుతున్న కొద్దీ నాలో విరక్తి పెరిగిపోయింది. అదిగాక అమ్మ పోవడం, ఎన్ని ప్రయత్నాలుచేసినా నాకే ఆధారమూ కల్పించలేని ఈ సంఘం మీద ద్వేషం నాలో భయంకరంగా పెరిగి పోయింది. కసి తీర్చుకోవాలని ఆవేశం వస్తుంది. భరించలేక పోయాను. పేదవాడి కోపం పెదవికి చేటుట. నా కోపం ఎవరిమీద తీర్చుకోను? అనుక్షణం నన్నూ అమ్మని నలిపి నలిపి నశించేలా చేసిన ఈ సంఘాన్ని నేనేం చెయ్యగల్ను. పేదవాళ్ళవడం వలన మా బ్రతుకులు ఇల్లా కాలిపోయాయి. గానీ, మమ్మా స్థితికి తెచ్చినవాడు....వాడు ధనవంతుడు గనుక పరువుగా, మర్యాదగా వుండే పెద్ద మనుష్యుడిలా చలామణీ అవుతూ వుంటాడు. అలాంటి 'పెద్ద మనుష్యుల' క్రూరపాదాల క్రిందే, మా లాంటి అల్ప ప్రాణులు అనేకం నాశనం అవుతున్నాయనీ సంఘానికేం తెల్సు: తెల్సినా ఈ గ్రుడ్డి సంఘం వారినేం చెయ్యగలిగింది? చేస్తుందీ!

నాలో ఆశలు చంపుకుని జీవచ్ఛవంలా బ్రతుకుదా మనుకున్నాను. కానీ, నన్నీ సంఘం అలా బ్రతకనివ్వలేదు. పోనీ, నా అసమర్థతే అనుకోండి. బ్రతకడం నేర్చుకోలేక పోయాను. నాలాంటి వారీ లోకంలో చాలా మందే వున్నారు. వారిలా ధైర్యంగా నిలబడలేక పోయాను. చేత కాని అసమర్థతతో ప్రాణాలు తీసుకోబోయాను. కానీ, మీరు అడ్డుపడి, మీ యింటికి తీసికెళ్ళి నాలో ఆశలు రేపాలని చూసారు. నా బ్రతుకు నాకు నిస్సారమని తెల్సు. మీ మాటల కంగీకరించినట్లే మిమ్మల్ని మోసగించి వెళ్ళిపోతున్నాను. తిరిగి 'ఆశావాదిని' చేయకండి. నన్నీ లోకంలో బ్రతికుండమని శపించకండి. జీవచ్ఛవమైన నేను తిరిగి "ఆశావాదిని కాలేను" నేనీ లోకంలో బ్రతికుండాలని ఏ మాత్రం అభిలషించడం లేదు.

ఇట్లు

బ్రతకలేని అభాగ్యుడు

"రాజారాం."

చక్రవర్తి మొఖం మాడిపోయింది. "ఎంత పని చేశావ్ రాజారాం!" ఆవేదనగా అనుకున్నాడు. అతనికి ముచ్చెమటలు పోసాయి, "అయినా, నేను పొరబాటు చేశాను! చిన్నతనంలో తమింటి ప్రక్కనే వుండే నిరుపమని, వలలో వేసుకుని చెరచింది తనేననీ, రాజారాం తన కొడుకేననీ అతనికి ముందుగానే చెప్పవలసింది! పొరబాటయిపోయింది!" అంటూ ఆవేదనగా ఆందోళనగా జుట్టు పీక్కున్నాడు చక్రవర్తి.

